www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం 27.02.2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- రాష్ట్రమంతా శివరాత్రి శోభ
- ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- భక్తి శ్రద్ధలతో మహేశ్వరుడికి ప్రత్యేక పూజలు
- వేములవాడకు పోటెత్తిన భక్తజన సంద్రం
- రాజన్నకు కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టువస్త్రాల సమర్పణ
- భక్తులతో సౌకర్యాలపై ఆరా తీసిన విప్ ఆది శ్రీనివాస్

# శివోహం






కలంజ్యోతి, ప్రతినిధి : మహాశివరాత్రి పురస్కరించుకుని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పుణ్యస్నానం ఆచరించి పరమశివుని దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. ఉత్సవాల సందర్భంగా విద్యుత్ కాంతులతో ఆలయాలు మెరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. శివాలయాలు శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. కోరిన కోర్కెలు తీర్చి.. భక్తుల పాలిట కొంగుబంగారమైన మహాశివుడిని హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తి ప్రపత్తులతో కొలిచేందుకు చిన్నా, పెద్ద అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహిస్తున్నారు.








# భక్తజన సంద్రం ఎములాడ రాజన్న క్షేత్రం



**కలంజ్యోతి, వేములవాడ :** వేములవాడ రాజన్న సన్నిధి బుధవారం శివనామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎటుచూసినా భక్తజన సందోహం కనిపించింది. రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి వేకువజాము నుంచే ఆలయానికి చేరుకున్నారు. ధర్మగుండంలో స్నానలు చేసి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కును చెల్లించుకున్నారు. తలనీలాలతో పాటు బంగారం(బెల్లం) మొక్కులను సమర్పించారు. క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉండి మరీ స్వామి వారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయంతో పాటు అనుబంధ బద్దిపోశమ్మ, భీమేశ్వర, నగరేశ్వర, కేదారేశ్వర ఆలయాల్లోనూ భక్తులు బారులుదీరారు. భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు సేవలందించారు.

**రాజన్నకు పట్టువస్త్రాల సమర్పణ..**

రాజరాజేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పొన్నం ప్రభాకర్ దంపతులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అద్దాల మండపంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ దంపతులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులకు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

**మార్మోగిన శివానమస్మరణ..**

41రోజులుగా దీక్షలో లీనమైన దాదాపు వెయ్యి మందికిపైగా శివస్వాములు 'ఓం నమశ్శివాయ..' అంటూ చేసిన శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం, రాజన్న అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో ఇరుముడులను విప్పి, మాల విరమణ చేశారు.

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ..**

జాతర ఏర్పాట్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరిశీలించారు. భక్తులకు మెరుగైన సేవలందించాలని ఆదేశించారు.ఇక్కడ వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**భక్తులతో ప్రభుత్వ విప్ మాటామతి..**

మహాశివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు క్యూ లైన్, ధర్మ గుండం, ఆలయాల పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో శానిటేషన్ వెను వెంటనే చేయాలని సూచించారు. భక్తులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. భక్తులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే శివ స్వాముల లైన్ పరిశీలించి స్వాములతో కాసేపు ముచ్చటించారు.

**కేంద్ర మంత్రి ప్రత్యేక పూజలు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రజలందరూ రాజన్న కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి ప్రశాంతంగా కలకాలం ఉండాలని సంజయ్ వేడుకున్నట్లు చెప్పారు. ఇటీవల ప్రధాన మంత్రి రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం దేశమంతా ఒక చర్చ కొనసాగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజమంతా ఒక్కసారైనా వేములవాడ పుణ్యక్షేత్రానికి వెళ్లి రాజన్నను దర్శించుకోవాలని ఆకాంక్షిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ ఆలయ పవిత్రత, శక్తిని నరేంద్ర మోడీ దేశానికి తెలియజేశారని తెలిపారు.



**కేసీఆర్ తోనే ఆలయాలకు శోభ : కవిత**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ రూ. 250 కోట్లతో చేపట్టిన వేములవాడ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. గుడిచెరువు వద్ద చేపట్టాల్సిన భక్తుల వసతులను చేపట్టాని కోరారు. కేసీఆర్ రాజన్న పేరుతో సిరిసిల్ల రాజన్న జిల్లాను ఏర్పాటు చేశారన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిరిసిల్లను మళ్లీ ఉరిసిల్లగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

# కీలక బిల్లులకు ఆమోదం తెలపండి

## ప్రధాని మోదీకి సీఎం రేవంత్ వినతి



**కలంజ్యోతి, న్యూఢిల్లీ :** రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత, కులగణనతో పాటు ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు సంబంధించి కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. బుధవారం నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చలు జరిపారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చించారు. సెకండ్ ఫేజ్‌లో భాగంగా మెట్రో రైల్ కారిడార్ ను నగర శివారు ప్రాంతాలకు విస్తరించేందుకు చేపడుతున్న డీపీఆర్‌ను సీఎం.. ప్రధానికి వివరించారు. ఇప్పటికే మెట్రో రైలును శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ముచ్చర్లలోని ఫ్యూచర్ సిటీవరకు విస్తరించేందుకు ఇప్పటికే పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. హెచ్ఎండీఏ, తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి, హైదరాబాద్ మెట్రో రైల్ కలిసి సర్వే నిర్వహించారని వెల్లడించారు. ఈ క్రమంలో దాదాపు 22 కి.మీ మేర మెట్రో రైలు ట్రాక్ నిర్మాణం కానుందని చెప్పారు. ఈ క్రమంలో మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ప్రారంభించబోయే పలు ప్రాజెక్టులకు సంబంధించి నిధులు, రాష్ట్ర విభజన చట్టంలోని వివిధ పెండింగ్ సమస్యలను చర్చించారు. చివరగా ఎస్ఎల్‌బీసీ లో ఇరుక్కుపోయిన కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు కొనసాగుతోన్న రెస్క్యూ ఆపరేషన్ వివరాలను ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని మినీ వివేకానంద స్టేడియంలోని ఎమ్మెల్సీ ఎన్నికలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. వివేకానంద మినీ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో రూట్ బస్సులను పరిశీలించారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించా లని అధికారులకు ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 71, పోలింగ్ కేంద్రాల్లో 53, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో 20, ఉపాధ్యాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్స్ 35000 వేల 280 మంది పట్టభద్రులు ,1769, మంది టీచర్స్ ఓటర్ ఉన్నారు అని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. 12 సెక్టర్లలో ప్రతి రూట్ బ్యాలెట్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సం ఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమ లు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా ఎలక్షన్ అధికారులు ఆర్డీవోలు సిబ్బంది పాల్గొన్నారు.




**పోలింగ్ కేంద్రాల పరిశీలన..**

అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల, రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర)పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల సంఘం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు
- మరికొద్ది గంటల్లో పోలింగ్ ప్రారంభం
- ప్రచారం గడువు ముగియడంతో ప్రలోభాలకు తెరలేపారనే ఆరోపణలు



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఇందుకోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు నానాతంటాలు పడిన ప్రధాన పార్టీల, సంఘాల అభ్యర్థులు, నాయకులు ప్రచార గడువు ముగిసిన వెంటనే ప్రలోభాలకు తెరలేపారని.. ఒక్కో ఓటుకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు పంపిణీ చేశారనే చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారు పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడూ మానిటరింగ్ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పోలింగ్ అనంతరం ఆయా జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని తెలిపారు. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో రాజకీయ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరచనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతల ఆయా జిల్లాల సీపీలు, ఎస్పీలు పర్యవేక్షిస్తున్నారు.



# ముగిసిన మహా సంగమం

## మహాకుంభమేళా@67 కోట్లు!

## ప్రపంచ రికార్డులూ బద్ధలే!

ప్రయాగ్ రాజ్ : మహా కుంభమేళాకు ప్రపంచంలో ఏ ఆధ్యాత్మికత పర్వదినం రోజున రానంత మంది భక్తులు వస్తున్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్త రికార్డులు నమోదయ్యాయి. మహాశివరాత్రి పర్వదినం, ఆఖరి రోజు కావడంతో ఉదయం 10 గంటల వరకే 90 లక్షల మంది త్రివేని సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించగా, సాయంత్రం 4 గంటల వరకు ఆ సంఖ్య 1.5 కోట్లకు చేరుకుంది. 67 కోట్లకు పైగా పుణ్య స్నానాల రికార్డును కూడా సొంతం చేసుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 65 కోట్ల రికార్డు గిన్నిస్ బుక్ లో నమోదైంది. దీంతోపాటు మరో మూడు రికార్డులు కూడా నమోదయ్యాయి. కాగా బుధవారం ఆఖరి రోజు కావడంతో వైమానిక దళం ఎయిర్ షో నిర్వహించింది. భక్తులపై పూలవర్షం కురిపించారు. ఉదయం నాలుగు గంటల నుంచే సీఎం యోగి ఆదిత్యనాథ్ భక్తుల ఏర్పాట్లను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేస్తున్నారు.



# వంగర కైలాస కల్యాణ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని కైలాస కళ్యాణ క్షేత్రాన్ని బుధవారం రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దర్శించుకున్నారు. పూజారులు సాగరంగా స్వాగతించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుఖంగా ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నానని అన్నాడు. వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అందుకు గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిధులు ఎంతైనా అందిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో పీవీ సోదరుడు మనోహర్ రావు, పెద్ది వెంకటనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, చెయాల తిరుపతి రెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి, వొళ్ళాల రమేష్, ఏసీపి తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, వంగర ఎస్సై దివ్య, మల్కనూర్ ఎస్సై సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముత్తారం, ముల్కనూరు, కొత్తకొండ, వంగర, మాణిక్యాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం మహాశి వరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు వేకువజామునే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి కావడంతో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. భక్తులు ఆలయాల వద్ద చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

కలంజ్యోతి
గురువారం 27.02.2025 General News 5

# వన దుర్గామాతకు పట్టు వస్త్రాలు

## సమర్పించిన మంత్రి దామోదర్ రాజర్సింహా



**కలంజ్యోతి, నర్సాపూర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఏడుపాయల దుర్గాభవాని మాత దగ్గరికి భారీ ఎత్తున ప్రజలు వచ్చే వారి కోరికలు నెరవేర్చాలని అమ్మవారిని కోరుకుంటారని ఆయన తెలిపారు. వన దుర్గమాత అమ్మవారు రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మెదక్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని, పీఎస్సీఎస్సీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.





## వైద్యనాథేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలంలోని ఎల్కుర్తి హవేలీలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. గంగా భవాని సమేత వైద్యనాథేశ్వరాలయం ఆలయ అర్చకులు ఉమామహేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు.

## కోరిన కోర్కెలు తీర్చే దైవం భోళా శంకరుడు

### బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని దుర్గా చిదంబర నటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన విశేష పూజలకు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జలాభిషేకం నిర్వహించిన మాత్రమునే కోరిన కోర్కెలు తీర్చే దైవం ఆ భోళా శంకరుడని, స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా అష్టైశ్వర్యములతో జీవించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, జగద్గిరిగుట్ట వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, సీనియర్ నాయకులు కాలే గణేష్, బాల మల్లేష్, పులి మహేష్, ఆర్ మల్లాగౌడ్, అనిల్, లోకేష్ రామ్ గౌడ్, వెంకటేష్, పాల్గొన్నారు.





## క్రీడా సామగ్రి అందజేత

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్, టీ షర్ట్స్, క్యాప్స్ సుమారు రూ.45 వేల విలువ గల కిట్టును క్రీడాకారులకు పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, క్రీడాకారులు నవీన్ రెడ్డిని సన్మానించారు. అనంతరం నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణగా ప్రవర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో గన్నేరం నర్సయ్య, మీసరగండ్ల అనిల్ కుమార్, కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అమ్ముల అశోక్, ల్యాగల భాగయ్య, ఎల్లవేణి రమేష్, పయ్యావుల బాలయ్య, పయ్యావుల కనుకయ్య, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ కౌన్సిలర్ రంగారావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్నను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, ప్రసాద్, మహేష్, భాస్కర్ రెడ్డి, రాజేష్, అజమ్ పాల్గొన్నారు.




## 1405 రోజులుగా అన్నదానం

### - మై వేములవాడ చారిటబుల్..

**కలంజ్యోతి, వేములవాడ :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1405 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు మధు మహేష్ తెలిపారు. దాతల సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, చల్లా సత్తయ్య పాల్గొన్నారు.

కలంజ్యోతి
General News గురువారం 27.02.2025



# శివోహం

